
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 20 । అక్టోబర్ । 2024



సోమశిలలో 58.735 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారం 58.735 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పై నుంచి 31,039 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.80,130
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.7,280
మూడు శాతం జీఎస్టీతో	రూ.7,498
నవర (8 గ్రాములు)	రూ.59,984

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 30.1 /26.5

అల్పపీడన ద్రోణి కారణంగా జిల్లాలో ఆదివారం అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖాధికారులు తెలిపారు. గాలిలో తేమ 88 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్

వీఓఏలను విధుల్లో కొనసాగించాలి

- హైకోర్టు తీర్పు

గుడ్లూరు (కందుకూరు రూరల్): గుడ్లూరు మండలంలో తొలగించిన 11 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏ)ను తిరిగి విధుల్లో కొనసాగించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న 11 మంది వీఓఏలను అకారణంగా తొలగించారని వారు హైకోర్టును ఆశ్రయించారు. వీరిలో జి.ప్రసన్న (చినలాటరఫి), ఎం.వెంకట సునీత (గుడ్లూరు-4), వై.తిరుపతమ్మ (రాళ్లపాడు), బి.అంకమ్మ (పూరేటిపల్లి), ఎన్.మల్లిక (పరకొండపాడు), సీహెచ్ సుభాషిణి (పూరేటిపల్లి), జె.నాగపుష్ప (మొగుళ్లూరు), జి.లక్ష్మీప్రజ్ఞ (గుండ్లపాళెం), పి.జ్యోతి (గుడ్లూరు-2), ఎస్.విజయలక్ష్మి (రామచంద్రపురం), ఎస్.మౌనిక (దారకానిపాడు-2) హైకోర్టును ఆశ్రయించగా వారిని తిరిగి కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు అధికార పార్టీ నాయకులకు చెంపపెట్టుగా మారింది. వెలుగు ఇన్‌చార్జి ఏపీఎంగా ఉన్న లింగసముద్రం ఏపీఎం సింహాద్రికి శుక్రవారం వీఓఏలు ఆర్డర్‌లు అందించారని తెలిపారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా వీఓఏలను ఎన్నుకుంటారని, దీనిని గ్రామ సమాఖ్య సంఘాలకు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శాస్త్రోక్తంగా శ్రీవారి కల్యాణం



స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

రాపూరు : మండలంలోని పెంచలకోనలో కొలువైన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. 6 గంటలకు పూలంగి సేవ చేశారు. 10 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్యకల్యాణ మండపంలో కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. తదుపరి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ చేపట్టారు.

ముంచుకొస్తున్న మరో అల్పపీడనం



నెల్లూరు (దర్గామిట్ట): జిల్లాపై మరో అల్పపీడనం ప్రభావం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు వణికించిన భారీ వర్షాలు తెరిపి ఇవ్వడంతో ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో జిల్లా వ్యాప్తంగా శనివారం వేకువజాము నుంచే చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఆదివారం ఉత్తర అండమాన్‌లో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముందని, ఇది వాయువ్య దిశగా కదిలి అల్పపీడనంగా మారుతుందని, దీని ప్రభావం జిల్లాపై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. శనివారం జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు తదితర నియోజకవర్గాలతో పాటు నగరంలో ఒక మోస్తారు వర్షం కురిసింది. జిల్లాలో కనిగిరి, సర్వేపల్లి, అనంతసాగరం చెరువులు జలకళను సంతరించుకున్నాయి. సోమశిల జలాశయం 60 టీఎంసీలకు చేరువైంది.

మంత్రుల మధ్య ఇసుక వార్





జిల్లాలో ఇసుక ఓపెన్ రీచ్‌ల టెండర్ల వ్యవహారం ఇద్దరు మంత్రుల మధ్య ప్రత్యక్ష యుద్ధానికి తెరతీసింది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా లాటరీ విధానంలో పారదర్శకంగా ఇసుక రీచ్‌లు కేటాయించాలని మంత్రి నారాయణ ఇచ్చిన ఆదేశాలను మరో మంత్రి ఆనం తిప్పికొట్టారు. తన ఇలాకాలో ఉండే ఇసుక రీచ్‌లపై నారాయణ పెత్తనం ఏమిటన్నట్లుగా కన్నెర్ర చేశారు. బరితెగించి బాహాటంగానే కాంట్రాక్టర్‌ను, కలెక్టర్‌ను బెదిరించిన ఆనం.. ఏకంగా సహచర మంత్రి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తన ఆధిపత్యంతో రీచ్‌ల కేటాయింపునే రద్దు చేయించారు. నామినేషన్ పద్ధతిలో తన అనుచరులకు కట్టబెట్టించుకున్నారు. మంత్రి నారాయణను చెల్లని నాణెం చేశారు.

- అగాధం సృష్టించిన ఓపెన్ రీచ్‌ల టెండర్ల వ్యవహారం
- 69 శాతం లెస్‌తో టెండర్లు దక్కించుకునేందుకు ఆనం కుతంత్రం
- పారదర్శకంగా లాటరీ విధానంలో రీచ్‌లు కేటాయించమన్న మంత్రి నారాయణ
- టెండర్లు రద్దు చేయించేందుకు చక్రం తిప్పిన మంత్రి రామనారాయణ
- తన అనుచరులకే నామినేషన్‌పై రీచ్‌లు కట్టబెట్టిన వైనం
- చెల్లని నాణెం.. నారాయణ

నారాయణ ఆదేశాలు 48 గంటల్లోనే రద్దు

టీడీపీ ప్రభుత్వంలో నంబర్ టుగా చెలామణి అవుతున్న మంత్రి నారాయణ ఆదేశాలు 48 గంటల్లోనే రద్దు చేయించి.. తన ఆదేశాలు అమలు జరిగేలా మరో మంత్రి ఆనం చక్రం తిప్పారు. మంత్రి నారాయణ ఎవరు.. అంటూ కలెక్టర్‌పై అగ్గిమీద గుగ్గిలం కావడంతో పాటు టెండర్ల వ్యవహారంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సీఎం కార్యాలయంలో పంచాయితీ పెట్టి లాటరీ ద్వారా చేసిన కేటాయింపులను రద్దు చేయించారు.

మంత్రి నారాయణకు తీవ్ర అవమానం

ఇసుక టెండర్ల వ్యవహారంలో మంత్రి నారాయణకు అవమానం జరిగిందని ఆ పార్టీలోనే అంతర్గతంగా చర్చ జరుగుతోంది. టీడీపీకి ఆర్థికంగా వెన్నుముక లాంటి నారాయణ ఆదేశాలకు దిక్కేలేకుండా పోయిందని ఆ పార్టీ నేతలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. మంత్రి నారాయణ తీసుకున్న పారదర్శక నిర్ణయాన్ని అమలు చేసిన తర్వాత అడ్డుకోవడం అంటే ఆయన్ను అవమానించినట్లేనని ఆ పార్టీలోని సీనియర్ నేత వ్యాఖ్యానించారు. కలెక్టర్ సైతం మంత్రి నారాయణ ఆదేశాలను పక్కన పెట్టడంతో జిల్లా యంత్రాంగంలో కూడా చెల్లని నాణెం అయ్యారనే చర్చ నడుస్తోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో ఇద్దరు మంత్రుల మధ్య ఇసుక తుఫాన్ పెను దుమారం రేపుతోంది. టీడీపీ ప్రభుత్వంలో నంబర్ టు మంత్రిగా చెలామణి అవుతున్న నారాయణ ఆదేశాలకే దిక్కులేకుండా పోయింది. మరో మంత్రి ఆనం కింగ్ మేకర్‌గా చక్రం తిప్పే స్థాయిలో వ్యవహరిస్తున్నారు. గడిచిన రెండు రోజుల్లో జరిగిన పరిణామాలు ఇద్దరు మంత్రుల మధ్య అగాధాన్ని సృష్టించాయి. ఇసుక టెండర్ల వ్యవహారంలో మంత్రి ఆనం తన పంతం నెగ్గించుకోవడంతో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆయన కోటరీలో చేరిపోయారు. ఈ వ్యవహారం కలెక్టర్ ఆనంద్‌కు తలనొప్పిగా మారింది.

రీచ్‌లను పంచుకునేందుకు..

జిల్లాలోని పెన్నానదిలో నాలుగు చోట్ల ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. మినగల్లు, పడమటి కంభంపాడు, పల్లిపాడు, విరువూరులో ఓపెన్ రీచ్‌ల ద్వారా 2.86 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తెచ్చేందుకు ఈ నెల 6న టెండర్లను ఆహ్వానించారు. టెండర్ల ప్రక్రియను నామమాత్రం చేసి టీడీపీ నేతలకే కట్టబెట్టేందుకు మంత్రి ఆనంతో పాటు ఇద్దరు ఎమ్మెల్యేలు రాజకీయంగా ఒత్తిడి తెచ్చారు. చివరి తేదీ వరకు ఎవరూ టెండర్లు దాఖలు చేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆఖరు రోజు 16వ తేదీన ఆయా రీచ్‌లకు టీడీపీ నేతలతో పాటు బయట వ్యక్తులు మొత్తంగా 23 మంది కాంట్రాక్టర్లు 43 దరఖాస్తులు దాఖలు చేశారు. వీటిలో ఒకటి జీఎస్టీ సక్రమంగా లేకపోవడంతో రద్దయింది.

69 శాతం లెస్‌తో తమ్ముళ్ల టెండర్లు

నదుల్లో ఇసుక తవ్వకాలు జరిపించేందుకు మెట్రిక్ టన్నుకు గతంలో రూ.90 నుంచి రూ.100 చొప్పున ప్రభుత్వం చెల్లించేది. అంతకంటే తక్కువ ధరకే కేటాయిస్తే గిట్టుబాటు కాదని, అక్రమ రవాణాకు ప్రోత్సహించినట్లే అవుతుందని భావించిన కలెక్టర్ ఆనంద్ టన్నుకు రూ.114.90 వంతున నిర్ణయించి టెండర్లు ఆహ్వానించారు. కానీ టీడీపీ నేతలు మాత్రం రీచ్‌ల్లోకి ఎంట్రీ అయితే చాలన్నట్లుగా 69 శాతం లెస్‌తో కేవలం రూ.36 మాత్రమే కోట్ చేశారు. టీడీపీ నేతలు లోకాస్ట్‌లో టెండర్లు వేయడంతో వారికి కేటాయిస్తే అక్రమాలకు ఆస్కారం ఉంటుందని భావించిన కలెక్టర్ ఆనంద్ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్లతో సమావేశమైన మంత్రి నారాయణ టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా చేయాలంటే లాటరీ విధానం ఉత్తమమని భావించి ఆ ప్రకారమే కేటాయించమని కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు. కలెక్టర్ లాటరీ విధానంలో నలుగురు కాంట్రాక్టర్లకు నాలుగు రీచ్‌లకు అనుమతులు కేటాయించారు. ఒక్కో రీచ్‌కు ముగ్గురిని ఎంపిక చేసి ప్రథమ స్థానంలో ఉన్న వారికి రీచ్‌ను కేటాయించారు. మరో ఇద్దరిని రిజర్వులో ఉంచారు.

నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టేశారు

ఇసుకను ఓపెన్ రీచ్‌లను ఓ పథకం ప్రకారం మంత్రి ఆనంతో పాటు ఇద్దరు ఎమ్మెల్యేలు తమ గుప్పెట్లోకి తెచ్చుకున్నారు. తమ అనుచరులకు నామినేషన్ పద్ధతిలో ఒక్కొక్కరికి 5 వేల టన్నుల తవ్వేందుకు తాత్కాలిక అనుమతులు ఇప్పించేశారు. ఆదివారం నుంచి బహిరంగంగానే ఇసుక దోపిడీకి జిల్లా అధికార యంత్రాంగం గేట్లు ఎత్తి రాచబాట వేశారు.

ప్రజలతో మమేకానికే పల్లెనిద్ర

- పాత నేరస్తుల కదలికలపై నిఘా
- గంజాయి నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్
- అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు
- క్షేత్రస్థాయి పర్యటనల్లో సమస్యలు గుర్తించాలి
- అందరి సహకారంతోనే ప్రథమ స్థానం
- 'సాక్షి'తో ఎస్పీ కృష్ణకాంత్



ఇంటర్వ్యూ

సాక్షి ప్రతినిధి, నెల్లూరు

'పోలీస్ శాఖ చేపట్టిన పల్లెనిద్ర సత్ఫలితాలిస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుస్తాయి. స్వయంగా పరిశీలించడం ద్వారా వాటికి శాశ్వత పరిష్కారం చూపించే అవకాశం ఉందని, ఆ లక్ష్యంతోనే పల్లెనిద్రకు శ్రీకారం చుట్టాం. డీఎస్పీలు మొదలు ఎస్‌ఐల వరకు గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మమేకమవుతున్నారు. అసాంఘిక శక్తుల కదలికలపై పక్కా సమాచారం సేకరించి ఉక్కుపాదం మోపుతున్నామని' ఎస్పీ కృష్ణకాంత్ చెప్పారు. ఆయన తన కార్యాలయంలో 'సాక్షి' ప్రతినిధితో జిల్లాలో పోలీస్ శాఖ విజన్‌పై ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..

24/7 ఆన్ డ్యూటీ

ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా.. ఏ సమయంలోనైనా నేరుగా నాకు కాల్ చేయొచ్చు. 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటాం. వారి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో ప్రతి పోలీసుస్టేషన్‌ను సందర్శిస్తున్నాం. స్థానిక పరిస్థితులను తెలుసుకుంటున్నాం. అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలతో మమేకమై తామున్నది మీకోసమేనన్న భరోసా వారిలో కల్పిస్తున్నాం. టీమ్ అంతా కష్టపడడంతో గత నెలలో జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 1,012 కేసులు పరిష్కరించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచాం. డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తాం.

నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

సమాచార వ్యవస్థ మెరుగు పడింది. నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాం. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నాం. రౌడీషీటర్లు, పాతనేరస్తుల కదలికలపై నిఘా పెంచాం. జైల్ మానిటరింగ్ వ్యవస్థను పటిష్టం చేశాం. జిల్లాలో ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా యాక్టివ్ రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ జాబితాలను సిద్ధం చేస్తున్నాం. వారికి ప్రత్యేక రీతిలో కౌన్సెలింగ్ ఇస్తాం. అవసరమైతే పీడీ యాక్ట్‌లు నమోదు చేస్తాం. రాత్రి వేళల్లో నేరాలు అధికంగా జరుగుతున్న దృష్ట్యా బీట్‌లను పెంచాం. త్వరలో సీసీఎస్, స్థానిక పోలీసులతో బృందాలను ఏర్పాటు చేసి దొంగతనాల నియంత్రణ, ముందస్తు కట్టడి దిశగా ముందుకు వెళతాం. స్థానికుల భాగస్వామ్యంతో జిల్లా అంతటిని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకెళుతున్నాం.

మత్తు పదార్థాలపై నిఘా

మత్తు పదార్థాలైన గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు త్వరలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా పెట్టి దాడులు పెంచాం. గతంలో గంజాయి కేసుల్లోని నిందితులు ప్రస్తుతం ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారనే వివరాలు సేకరిస్తున్నాం. వారందరిని బైండోవర్ చేస్తున్నాం. ఎప్పటికప్పుడు వారి కదలికలను మానిటరింగ్ చేస్తున్నాం. క్రికెట్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

పోలీసు సంక్షేమానికి పెద్ద పీట

నిరంతరం ప్రజల భద్రతలో తలమునకలై విధులు నిర్వర్తించే పోలీస్‌శాఖల్లో వివిధ క్యాడర్లలో పనిచేసే సిబ్బంది, అధికారుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం. ప్రతి వారంలో ఒక రోజు పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించి సిబ్బంది సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నాం. బదిలీలను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం.

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు

జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర, ఆర్‌అండ్‌బీ రోడ్లలో ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం. జిల్లాలో ప్రమాదాలు అత్యధికంగా జరిగే హాట్ స్పాట్లను గుర్తించి అక్కడ స్టాపర్స్, డ్రములు్మ ఏర్పాటు చేస్తున్నాం. వాహన చోదకులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టులు ధరించాలి. నెల్లూరు నగరంలో ట్రాఫిక్‌ను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. నగరంలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాం. త్వరలో సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తాం.

ప్రజల్లో చైతన్యానికి చర్యలు

ప్రజల ఏ విధంగానూ నష్టపోకుండా, ఇబ్బందులకు గురికాకుండా చైతన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రధానంగా సైబర్ నేరాలకు గురి కాకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. విద్యాసంస్థల్లో మహిళలు, బాలికల రక్షణ చట్టాలు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, మత్తు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నాం. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930, సైబర్ మిత్ర 9121211100, 'ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ సైబర్ క్రైమ్.జీఓ.ఇన్' ద్వారా ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నాం. డయల్ 112పై విస్తృత అవగాహన కల్పిస్తున్నాం.

మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేసింది

- జనావాసాల మధ్య మద్యం షాపులేంటి
- ప్రజల అభిప్రాయం పట్టదా?
- ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



నరుకూరు సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా, సీపీఎం నాయకులు

తోటపల్లిగూడూరు: రాష్ట్రాన్ని టీడీపీ ప్రభుత్వం మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేసిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమారి, షేక్ మస్తాన్ మండిపడ్డారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా వ్యవహరించి మద్యం షాపులను జనావాసాల మధ్యే ఏర్పాటు చేయడాన్ని గర్హించారు. ప్రభుత్వంతో పాటు అధికారులు, మద్యం వ్యాపారులు పునరాలోచన చేయకుంటే మహిళలందరం కలిసి షాపులపై దండెత్తాల్సి ఉంటుందని హెచ్చరించారు. మండలంలోని నరుకూరు సెంటర్‌లో జనావాసాల మధ్య అసౌకర్యంగా ఉన్న మద్యం దుకాణాన్ని ఊరికి దూరంగా మార్చాలంటూ సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా ఆందోళన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన నిరసనలో మహిళా సంఘ నేతలు పాల్గొన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఐద్వా నేతలు శివకుమారి, షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ గతంలో ఉన్న వాటికంటే అదనంగా 800 కొత్త షాపులకు లైసెన్స్‌లను ఇచ్చి మహిళల మాన, ప్రాణాలతో ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలకు కారణం మద్యమే అనే విషయం పాలకులకు తెలియదా అని ప్రశ్నించారు. మద్యం వల్ల నిత్యం గొడవలు, తగాదాలతో అశాంతియుత వాతావరణం నెలకొందన్నారు.

నరుకూరు సెంటర్‌లో మద్యం షాపు వద్దు

వేలాది మంది జనాలతో నిత్యం రద్దీగా ఉండే నరుకూరు సెంటర్ మద్యం షాపును ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని ఐద్వా నేతలు స్పష్టం చేశారు. మెయిన్‌రోడ్డులో నడి బజారులో మద్యం షాపు ఉండడంతో ప్రజలు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి నరుకూరు సెంటర్‌లో జనావాసాల మధ్య ఇబ్బందికరంగా ఉన్న మద్యం దుకాణాన్ని ఊరికి దూరంగా మార్చాలన్నారు. ఇదే ప్రాంతంలో మద్యం దుకాణాన్ని నడపాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకుంటున్న మహిళల ఉద్యమం

- మందుబాబులను అడ్డుకుని నిరసన
- దుకాణం ఎదుట ఫ్లెక్సీ చించివేత
- పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసుల రంగ ప్రవేశం



ధర్నా చేస్తున్న మహిళలు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెంలోని జొన్నవాడ సెంటర్‌లో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వబోమంటూ మహిళలు సాగిస్తున్న ఉద్యమం ఊపందుకుంది. శనివారం మధ్యాహ్నం నుంచి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున షాపునకు అడ్డంగా కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. దుకాణానికి వచ్చే మందుబాబులను లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కొందరు మహిళలు అక్కడ ఏర్పాటు చేసిన మద్యం దుకాణానికి సంబంధించిన ఫ్లెక్సీని తొలగించారు. మహిళల ఆందోళన ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీస్తుందని తెలుసుకుని పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఎస్సై సంతోష్‌రెడ్డి మహిళలతో మాట్లాడారు. ఎస్సై మూడు రోజుల్లోగా షాపును మరో ప్రాంతంలో ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు చర్యలు

- పొదుపు సంఘాల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్
- డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి




మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ

నెల్లూరు (పొగతోట): పొదుపు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి తెలిపారు. శనివారం డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో ఏపీఎంలు, ఏసీలకు ఆన్‌లైన్ డిజిటల్ కామర్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పీడీ మాట్లాడుతూ పొదుపు మహిళల ద్వారా అనేక పరిశ్రమలు స్థాపించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. పొదుపు మహిళలు పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేస్తున్న వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ సౌకర్యం ద్వారా విక్రయాలు జరిపించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నూతన ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుకుని అన్ని ఉత్పత్తులను ఓడీసీలో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పొదుపు మహిళలు ఉత్పత్తి చేస్తున్న 1,200 రకాల ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి వీఓఏ ఒక ఉత్పత్తిని అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి కుటీర పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు, ఉన్నతి ద్వారా ఆర్థిక చేయూత కల్పిస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ పీడీ రాజు, వెంకటేశ్వర్లు, ఏసీలు, ఎంపీలు పాల్గొన్నారు.

మెట్టను ముంచెత్తిన వర్షం

- పొంగిన వాగులు, వంకలు
- గ్రామాల మధ్య ఆగిన రాకపోకలు
- పలు కాలనీల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు
- రెండు చెరువులకు గండ్లు



ఉధృతంగా ప్రవహిస్తున్న పిల్లాపేరు

ఉదయగిరి: మెట్ట ప్రాంతాన్ని ఆకస్మిక వర్షం ముంచెత్తింది. శనివారం తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించడంతో మధ్యాహ్నం వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసు, రెవెన్యూ అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. భారీ వర్షానికి ఉదయగిరి కొత్త చెరువు, కొండాపురం మండలం కొమ్మిలోని గండికట్ల చెరువుకు రంధ్రాలు పడ్డాయి. ఉదయగిరి ఏఈ వేణు జేసీబీ సహాయంతో మరమ్మతులు చేపట్టి నీరు వృథాను అరికట్టారు. కొండాపురం ఏఈ రమేష్ రైతుల సహాయంతో రంధ్రం పూడ్చే ప్రయత్నం చేసిన వీలుకాకపోవడంతో పొక్లెయిన్‌తో పూడ్చేశారు.

ఉధృతంగా వాగులు, వంకలు

వరికుంటపాడు, దుత్తలూరు మండలాల్లో కురిసిన వర్షాలకు కనియంపాడు వద్ద ఉన్న పిల్లాపేరు వంతెనపై నీరు ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యశ్వంత్, పోలీసులు రాకపోకలు లేకుండా చర్యలు తీసుకున్నారు. కాటేపల్లి, మద్రాసుపల్లివాగు, మిడతవాగు, ఉప్పుటేరు, దున్నపోతుల వాగు, మన్నేరు ఉధృతంగా ప్రవహించడంతో కొన్ని గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి.

లోతట్టు ప్రాంతాల మునక

వింజమూరులో మూడు గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. బీసీ, జీబీకేఆర్ ఎస్టీ కాలనీలో పలు ఇళ్లలోకి నీరు చేరింది. పలువురు చేనేత కార్మికుల మగ్గాల్లోకి నీరు చేరింది. వీధులు వాగులను తలపించాయి. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గాలు ఆక్రమణకు గురికావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బీసీ, ఎస్సీ కాలనీల్లో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. మండలంలోని తక్కెళ్లపాడు కాలనీలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. దుత్తలూరు, ఉదయగిరి మండల కేంద్రాల్లో ఉన్న పలు కాలనీలు జలమయం కావడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు.



జీబీకేఆర్ ఎస్టీకాలనీలో ఇంటి చుట్టూ చేరిన నీరు

మూడు యూనిట్లలో విద్యుదుత్పత్తి

ముత్తుకూరు: మండలంలోని నేలటూరులో ఉన్న శ్రీదామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మూడు యూనిట్ల నుంచి విద్యుదుత్పత్తి జరుగుతున్నట్టు ప్రాజెక్ట్ ఇంజినీర్లు శనివారం తెలిపారు. 1వ యూనిట్లో 440, 2వ యూనిట్లో 470, 3వ యూనిట్లో 540 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతున్నట్టు వివరించారు.

ప్రభుత్వం ఆమోదిస్తే ఎన్నికలకు లైన్ క్లియర్

- కావలి మున్సిపాలిటీలో గ్రామ పంచాయతీ విలీన ప్రతిపాదన వెనక్కి
- అల్లూరు కూడా గ్రామ పంచాయతీగానే



కావలి మున్సిపల్ కార్యాలయం

కావలి: రాష్ట్రంలో 2021లో మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పటికీ, కావలి మున్సిపాలిటీ, అల్లూరు నగర పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. హైకోర్టులో వాజ్యాలు ఉండటంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ రెండింటికీ ఎన్నికలు జరపలేదు. అయితే వాటికి సంబంధించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరడంతో కోర్టులో వాజ్యాలు త్వరలో ముగియవచ్చని తెలుస్తోంది. ప్రభుత్వం చర్యలు తీసుకుంటే, కావలి, అల్లూరులలో ఎన్నికలు నిర్వహించడానికి అడ్డంకులు తొలిగిపోయినట్లే.

కావలి మున్సిపాలిటీ పరిస్థితి..

పట్టణానికి ఆనుకొని ఉన్న ముసునూరు, మద్దూరుపాడు, బుడంగుంట గ్రామ పంచాయతీలను 2013లో కావలి మున్సిపాలిటీలో విలీనం చేసిన తర్వాత, 2014 ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగాయి. గెలుపొందిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు 2019 ఏప్రిల్ వరకు పదవిలో ఉన్నారు. అనంతరం కావలి మున్సిపాలిటీలో చౌదరిపాళెం గ్రామ పంచాయతీని విలీనం చేసే ప్రక్రియ జరిగింది. దీన్ని వ్యతిరేకించిన చౌదరిపాళెం గ్రామస్తులు హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీంతో కావలి మున్సిపాలిటీ వ్యవహారం కోర్టుకు చేరింది. ఫలితంగా 2021 మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగినా, కావలి మున్సిపాలిటీలో నిర్వహించేందుకు వీలుపడలేదు. అప్పటి నుంచి హైకోర్టులో వ్యాజ్యం నడుస్తోంది. కావలి మున్సిపాలిటీ నుంచి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ)కు నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఇటీవల వెళ్లాలి. చౌదరిపాళెం గ్రామ పంచాయతీని కావలి మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రక్రియను విరమించినట్లు అందులో తెలియజేశారు. డీఎంఏ దాని ప్రాతిపదికన చౌదరిపాళెం గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేసుకోవడాన్ని విరమించుకున్నామని, ఆ గ్రామాన్ని పంచాయతీగా నోటిఫికేషన్ ఇచ్చుకోవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు నివేదిక పంపింది. ఈ అంశాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే చౌదరిపాళెం గ్రామ పంచాయతీగా పునరుద్ధరణ జరిగి, కోర్టులో వ్యాజ్యం ముగుస్తుంది. అప్పుడు కావలి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేందుకు లైన్ క్లియరవుతుంది.

అల్లూరు నగర పంచాయతీలో ఇలా..

అల్లూరును నగర పంచాయతీగా 2020లో మార్చారు. గ్రామ పంచాయతీతో పాటు పక్కనే ఉన్న నార్త్ మోపూరు, సింగపేట గ్రామ పంచాయతీలను కూడా అల్లూరు నగర పంచాయతీలో విలీనం చేశారు. ఈ ప్రక్రియపై కూడా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు కావడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించలేదు. అల్లూరును నగర పంచాయతీగా కాకుండా గ్రామ పంచాయతీగానే ఉండేలా, నార్త్ మోపూరు, సింగపేట గ్రామ పంచాయతీలుగా ఉండేలా అల్లూరు నగర పంచాయతీ నుంచి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ)కు ప్రతిపాదనలు చేరాయి. డీఎంఏ నుంచి పంచాయతీరాజ్ శాఖకు ప్రతిపాదనలు చేరాయి. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపితే పై మూడు గ్రామ పంచాయతీలుగా ఏర్పడతాయి. అలాగే కోర్టులో వ్యాజ్యం కూడా రద్దవుతుంది. అప్పుడు వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు మార్గం సుగమమవుతుంది.

అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

- 86.5 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితులు

రాయచోటి టౌన్: అంతర్ జిల్లా దొంగలను అరెస్ట్ చేసి వారి నుంచి 86.5 గ్రాముల బంగారు ఆభరణాలను రాయచోటి అర్బన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ వివరాలను శనివారం వెల్లడించారు. పట్టణంలోని లక్ష్మీపురంలో రెండిళ్లలో బంగారు ఆభరణాలను జూన్ 30న దొంగలు చోరీ చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక గాలివీడు రింగ్ రోడ్డు వద్ద ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితులను కావలి పట్టణం మానస హాల్ సమీపంలోని నండిపల్లె గోపీ, గుడిపల్లిపాడు లక్ష్మీగణపతివీధికి చెందిన లింగుటేరి రాంబాబుగా గుర్తించారు. వీరి నుంచి 14 గ్రాముల రెండు చైన్లు, ఆరు గ్రాముల కడియం, 27.750 గ్రాముల నల్లపూసల దండ, 38.750 గ్రాముల నాలుగు బంగారు గాజులు.. మొత్తం 86.5 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వివిధ పోలీస్‌స్టేషన్లలో 12 కేసుల్లో వీరు నిందితులుగా ఉన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చనున్నామని వివరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
[illegible] బ్రాంచి, 54-20-1B/3F/U6, [illegible] సూర్యనారాయణ [illegible], [illegible] రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, [illegible] విజయవాడ [illegible] సెక్షన్ 13(12) [illegible] రూలు 3 ప్రకారము [illegible] **ఋణగ్రహీతలు: శ్రీ పత్తి వెంకట కుమార్,** తండ్రి : వెంకట సుబ్బయ్య, ఫ్లాట్ నెం.103, 1వ ఫ్లోర్, [illegible] అపార్ట్‌మెంట్, [illegible] ఎస్టేట్స్, నెల్లూరు. **వేరొక చిరునామా: శ్రీ పత్తి వెంకట కుమార్,** తండ్రి: వెంకట సుబ్బయ్య, డోర్ నెం. 19/427, [illegible], నెల్లూరు - 524001. ఆంధ్రప్రదేశ్ వారు **తేది.09-08-2024** నాటికి [illegible] **రూ.42,64,649/-** (అక్షరాల నలభై రెండు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) । **తేది.10.08.2024** నుండి [illegible] 60 రోజులలోగా [illegible] **తేది.09-08-2024**న [illegible]

[illegible] సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4కు [illegible] **తేది.17-10-2024**న స్వాధీనత [illegible]

[illegible] **తేది.09-08-2024** నాటికి చెల్లించవలసిన **రూ.42,64,649/-** (అక్షరాల నలభై రెండు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా [illegible]

[illegible] సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) [illegible]

స్థిరాస్తుల వివరములు

ఎ-షెడ్యూలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, నెల్లూరు బిట్-1, కొత్తూరు పంచాయితీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, పట్టా నెం.121, [illegible] సర్వే నెం.51/ [illegible] ఎ.1.36 సెంట్లు [illegible] భూమి, సర్వే నెం.52 లోని ఎ.1.76 సెంట్లు, సర్వే నెం.51 లోని ఎ.3.06 సెంట్లు [illegible] భూమి, సర్వే నెం.53 లోని ఎ.3.59 సెంట్లు, పట్టా నెం.193, సర్వే నెం.51/2 లోని ఎ.0.30 సెంట్లు [illegible] భూమి, సర్వే నెం.66/ [illegible] లోని ఎ.0.02 సెంట్లు, పట్టా నెం.1556, సర్వే నెం.91/1బి లోని ఎ.0.53 సెంట్ల భూమి, పైన తెలిపిన మొత్తం విస్తీర్ణం ఎ.10.64 సెంట్ల భూమి [illegible] నెల్లూరు బిట్-1 [illegible] నెం.4, తేది.30.07.1971 [illegible] వార్డు నెం.12, డోర్ నెం.1277 [illegible] సర్వే నెం.54 లోని ప్లాట్ నెం.03,04,05,06,07 మరియు 08 ప్లాట్ల విస్తీర్ణం 216.66 అంకణములు లేదా 1773.28 [illegible] **హద్దులు : తూర్పు** : 25 [illegible] 130'-00", **దక్షిణం** : [illegible] 120'-00", **పడమర**: [illegible] 30 [illegible] 130'-00", **ఉత్తరం** : 33 [illegible] 120'-00".

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం **216.66** అంకణములు లేదా **1773.28** చ॥గ॥ల స్థలం, దీనిలో **6.77** అంకణములు లేదా **54.16** చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణం స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.

బి-షెడ్యూలు: పైన తెలిపిన ఎ షెడ్యూలు భూమి, [illegible] అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు కామన్ ఏరియాలతో కలిపి 1500 చ॥అ॥ల [illegible] కార్ పార్కింగ్ [illegible] ఫ్లాట్ నెం.103. **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : [illegible] మరియు ఓపెన్ టు స్కై [illegible].

(డాక్యుమెంట్ నెం.6470/2020, తేది.19.09.2020 ప్రకారం పత్తి వెంకట కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారి పేరున కలదు).

తేది : 17-10-2024
ప్రదేశం : నెల్లూరు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విజయవాడ

గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి


సమావేశంలో మాట్లాడుతున్న ఆనం

నెల్లూరు(సెంట్రల్): ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని తన క్యాంప్ కార్యాలయంలో మర్రిపాడు మండల నేతలతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నేతలు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామన్నారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా ఖయ్యూం


కలెక్టర్‌ను కలిసిన ఖయ్యూం

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా అబ్దుల్ ఖయ్యూం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న విజయ్ వినీల్‌కుమార్ వైఎస్సార్ జిల్లాకు బదిలీ కాగా, సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న అబ్దుల్ ఖయ్యూం ఆ స్థానంలో నియమితులయ్యారు. అనంతరం కలెక్టర్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా గతంలోనూ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా ఖయ్యూం పనిచేశారు.

దర్గా పక్కన మద్యం షాపును తొలగించాలి

అనుమసముద్రంపేట: మండలంలోని హసనాపురంలో నూతనంగా ప్రారంభించిన మద్యం దుకాణాన్ని తొలగించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రాన్ని అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. మసీదు, బంగారమ్మ దేవర గుడులు ఉండే ప్రాంతంలో వైన్ షాపును ఏర్పాటు చేయడం దారుణమన్నారు. గ్రామంలోని కొండపోరంబోకు స్థలం సర్వే నంబర్ 20లో దర్గాకు వెళ్లే స్థలాన్ని కొంత ఆక్రమించి మద్యం షాపును ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఫలితంగా ప్రార్థన మందిరాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దీన్ని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

జీవాలకు నట్టల నివారణ మందు



నెల్లూరు(సెంట్రల్): గొర్రెలు, మేకల్లో నట్టల నివారణకు మందులను ఉచితంగా అందిస్తున్నామని గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ ఏడీ మాధవీలత పేర్కొన్నారు. నెల్లూరులోని పడారుపల్లిలో గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని దాదాపు 14 లక్షల జీవాలకు మందులను వేస్తున్నామని చెప్పారు.

ఎంబీబీఎస్ సీటు పేరిట మోసం

నెల్లూరు(క్రైమ్): ఎంబీబీఎస్ సీటును ఇప్పిస్తానని రూ.30 లక్షలను కాజేసిన నిందితులపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. మాగుంట లేఅవుట్లో నివాసం ఉంటున్న సుధీర్ తన కుమార్తెకు ఎంబీబీఎస్ సీటు కోసం యత్నిస్తుండగా, క్రాంతినగర్‌కు చెందిన విజయకుమార్, సునీల్ పరిచయమయ్యారు. ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామంటూ సుధీర్ వద్ద పలు దఫాలుగా రూ.30 లక్షలను తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఇప్పించకపోవడంతో సుధీర్ ప్రశ్నించగా, కాలయాపన చేస్తూ వచ్చారు. ఇటీవల గట్టిగా నిలదీయడంతో సరైన సమాధానం చెప్పలేదు. దీంతో పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	140	బ్రాయిలర్ స్కిన్‌లెస్	276
లేయర్ (లైవ్)	115	లేయర్ చికెన్	195
బ్రాయిలర్ చికెన్	250		


కండలేరులో 35.556 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో శనివారం నాటికి 35.556 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. జలాశయంలోకి వరద కాలువ నుంచి 300, సోమశిల జలాశయం నుంచి 9900 క్యూసెక్కుల నీరు చేరుతోందని పేర్కొన్నారు. కండలేరు నుంచి సత్యసాయిగంగ కాలువకు 140, పిన్నేరు కాలువకు 10, లోలెవల్ కాలువకు 20, మొదటి బ్రాంచ్ కాలువకు 10 క్యూసెక్కులను విడుదల చేస్తున్నామని వెల్లడించారు.

కుమార్తెను అరెస్ట్ చేశామంటూ తండ్రికి బెదిరింపు కాల్

ఉదయగిరి: మీ కుమార్తెను అరెస్ట్ చేశామంటూ ఓ ప్రభుత్వోద్యోగికి గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ వాట్సాప్ కాల్ చేసిన ఘటన ఉదయగిరి పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల వివరాల మేరకు.. ఉదయగిరి పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు అనే ప్రభుత్వ ఉద్యోగి బజార్‌లో ఉండగా, ప్రొఫైల్‌లో పోలీస్ ఫొటో ఉన్న వాట్సాప్ కాల్ వచ్చింది. నేను పోలీస్‌ను మాట్లాడుతున్నాను, మీ కుమార్తెను అరెస్ట్ చేసి ఢిల్లీ తీసుకెళ్తున్నామని చెప్పారు. దీంతో వెంకటేశ్వర్లు వెంటనే ఇంటికెళ్లి కుమార్తెను కలిశారు. ఆ నంబర్‌కు మరోసారి ఫోన్ చేయగా, హిందీలో మాట్లాడి ఫోన్ కట్ చేశారు. వచ్చింది ఫేక్ కాలేనని గుర్తించి పోలీసులను సంప్రదించారు. సైబర్ క్రైమ్ అధికారులకు వివరాలను ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి పంపారు.

పొదలకూరు నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి : రూ.75
సన్నవి : రూ.55
పండ్లు : రూ.30

ఆక్రమణల చెరలో చుట్టుగుంట


చుట్టుగుంటను ఆక్రమించి నాటిన మొక్కలు

- మొక్కలు నాటి.. స్వాధీనం చేసుకునేందుకు యత్నం
- పట్టించుకోని రెవెన్యూ శాఖ

ఉలవపాడు: అధికారం ఉందనే ధీమాతో ఏకంగా ప్రభుత్వ కుంటనే ఆక్రమించేశారు. ఒక్క రోజులోనే అందులో మామిడి మొక్కలు వేశారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ శాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడలేదు. మండలంలోని కరేడు రెవెన్యూ పరిధిలోని మర్రిచెట్టు సంఘం సమీపంలో ఈ చుట్టుగుంట ఉంది. సర్వే నంబర్ 1538 - 2లో ఈ గుంట 4 ఎకరాల 75 సెంట్ల విస్తీర్ణంలో ఉంటుంది. ఇదే సర్వే నంబర్‌లో గతంలో గుంట పొరంబోకు భూమిలో 27 మంది ఎస్టీ కుటుంబాలకు పట్టాలను అందించారు. ఈ పట్టాలు ఇచ్చిన స్థలం పక్కనే చుట్టుగుంట ఉంది. ఇక్కడ నివసించే కుటుంబాలతో పాటు పశువులు, గొర్రెలు, పక్షులు నీరు తాగడానికి ఈ గుంట ఉపయోగపడేది. దీన్ని టీడీపీ సానుభూతిపరుడు, ఉలవపాడు హైస్కూల్ సంఘానికి చెందిన చలంచర్ల ఆంజనేయులు ఆక్రమించేశారు. గతవారం ఆక్రమణ పూర్తి చేసి ఆ మరుసటి రోజు మామిడి మొక్కలు నాటాడు. ఈ విషయమై గ్రామస్తులు తహసీల్దార్ లావణ్యకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. రెండేళ్ల క్రితం ఇలానే ఆక్రమించేందుకు యత్నించగా గిరిజనులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తహసీల్దార్ బ్రహ్మయ్య వెళ్లి ఇది ప్రభుత్వ భూమి అని ఆక్రమించకూడదని అడ్డుకున్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఆక్రమణకు అడ్డే లేకుండా పోయింది. ఉలవపాడు జెడ్పీటీసీ చేవూరి అరుణ తహసీల్దార్ లావణ్యకు ఫోన్ చేసి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని తెలియజేసినా, ఏ మాత్రం స్పందించలేదు. ఈ విషయమై తహసీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు యత్నించగా, ఆమె అందుబాటులోకి రాలేదు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-2333]

■ BA, B.Com, B.Sc, BBA, BCA, B.Lis, MA, M.Com, M.Sc, MCA, MBA, , M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT అక్టోబర్ 20వ తేది చివరి తేది: 9030030125. [T-2334]

REAL ESTATE

■ తిరుపతి, నెల్లూరు జిల్లాలలో ల్యాండ్స్, ప్లాట్స్ కావాలన్నవారు సంప్ర: NRK REDDY. 9640360796 [C-800009]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, పడారుపల్లి, కొండాయపాలెం, కల్లూరుపల్లి, బుజబుజనెల్లూరు, వేదయపాళెం పరిసర ప్రాంతాలలోని అన్ని లే అవుట్ల నందు ప్లాట్లు కొనబడును. 98494 89529. [NA-11140]

HOUSE FOR SALE
■నరుకూరు జంక్షన్ రోడ్డులో 65లక్షలకే గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 28 అం॥ ఇల్లు & పొదలకూరు రోడ్డులో అపార్ట్‌మెంట్ ఇళ్ళు అమ్మబడును. 70223 83029, 83746 56859. [NA-11138]

■అపార్ట్‌మెంట్ బడ్జెట్‌లో 65లక్షలకే, నెల్లూరులో ఇండిపెండెంట్ హౌస్ మంచి పోష్ ఏరియాలో 16.5 అం॥ల స్థలంలో (24×50) 15 అంకణాల కట్టుబడి, తూర్పు ఫేసింగ్ పూర్తి వాస్తుతో ఫుల్ ఉడ్‌వర్క్ విత్ సీలింగ్, ప్లాన్ అప్రూవల్‌తో అమ్మకం.98660 70797. [NA-759]

FLAT FOR SALE
■Flats for Sale Aura Pride New Construction at Lecturers Colony Magunta Layout North 2BHK 1347Sft and 3BHK 1672 Sft. Further Details Contact : 98855 00474, 99800 05305. [N-1253738]

■నెల్లూరు ముత్తుకూరు రోడ్డు పార్థసారథి నగర్‌లో తూర్పు ఫేసింగ్, ఫుల్ వుడ్‌వర్క్ గల 2 BHK ఫ్లాట్ (1100 Sft) అన్ని వసతులతో అమ్మబడును. సెల్ : 91002 95397. [NA-23743]

■ నెల్లూరు, ధనలక్ష్మి పురం, బొల్లినేని నర్సింగ్ కాలేజ్ దగ్గర, మెయిన్‌రోడ్‌లోని నూతన అపార్ట్‌మెంట్ లో 100% వాస్తుతో 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టు ఆక్యుపై. సంప్ర : 99592 43663 [G-235]

■నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, ఆధునిక వసతులతో NUDA మరియు AP RERA నిబంధనలను అనుసరించి గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 99593 90066, 92472 56585, 94933 09777. [NA-23813]

■నెల్లూరు, బి.వి.నగర్, బావార్చి హోటల్, ప్రక్క వీధిలో, ఆధునిక వసతులతో, NMC & RERA నిబంధనలతో నిర్మింపబడుతున్న "DRK Jewel Rocks" అపార్ట్‌మెంట్ నందు 2BHK / 3BHK Flats అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి సెల్ : 90300 44271, 98660 17066. [NA-23812]

LEASE / RENT
■గోడౌన్ లీజుకు కలదు: హరనాథపురం NH-5 దగ్గరలో 7200 Sqft 4 డోర్లతో ఏ రకమైన వస్తువులు భద్రపరుచుటకు బాడుగకు కలదు. సెల్ : 98489 20567, 94909 59859. [NA-23710]

PLOT FOR SALE
■Srihari Nagar West Facing 36 Ankanams Plot for Sale. Further Details Contact : 98482 67839. [NA-3927]

■నెల్లూరు రామలింగాపురంలోని శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ ప్రక్కన 79 అంకణముల ఉత్తరం, దక్షిణం రోడ్ ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 90141 24919. [NA-6644]

CHANGE OF NAME
I, NUKARAJU RADHAMMA (Old Name), Resident of D.No.27-4-138512, 302, 3rd Floor, Bharat Leela Elite Apartment, 4th Line, Jagadeesh Nagar, Nellore -524002, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as NUKARAJU RADHA (New Name) W/o. NUKARAJU VENGAL REDDY.

■నెల్లూరు, అయ్యప్పగుడి దగ్గర ఆటోనగర్ వెనుక మనుమసిద్ధినగర్‌లో గవర్నమెంట్ DTP లేఅవుట్‌లో 66అంకణముల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మబడును. సంప్రదించండి : 92464 34567. [NA-11125]

■పొదలకూరు దగ్గర ఆదూరుపల్లిలో రిథిక్ స్మార్ట్ సిటీ నందు నుడా అప్రూవ్డ్ న్యూ నేషనల్ హైవే ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్. సంప్ర: 88864 99889, 89850 39291. [NA-769]

■నెల్లూరు సిటీ కొత్తూరు బ్లాక్ నందు గల విజయలక్ష్మి నగర్‌లో DTCP L.P.No. 315/83లో ప్లాట్ నెం. 101 లోని 50 అం॥ ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర : 81066 67372. [NA-6645]

■బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలో బాంబే రోడ్డుకు దగ్గరలో 20 అంకణముల ప్లాట్స్ 7 లక్షలకే లేఅవుట్‌లో తక్కువ ధరకే అమ్మబడును. సంప్రదించండి: 63006 92596, 80081 64174. [NA-6642]

LEASE / SALE
■ వేదాయపాలెం రైల్వే స్టేషన్ వద్ద పాఠశాల లేక హాస్టల్ కొరకు 10000 Sft భవనం లాంగ్ లీజ్ / అమ్మకానికి కలదు. ఫోన్: 6309824365 [HA-178]

TO-LET
■నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్ హాలివుడ్ పుట్‌వేర్ ప్రక్క బిల్డింగ్ స్వాతి కాంప్లెక్స్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో, ఫస్ట్ ఫ్లోర్ 11×19 సైజు రూము బాడుగకు కలవు. సంప్ర: 94402 78331. [NA-763]

■సౌత్ ఆములూరు గ్రామం తోటపల్లి గూడూరు మండలం నందు ఇండిపెండెంట్ ఇల్లు (With Attached Bath Rooms) అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 94919 22489. [NA-23822]

■నెల్లూరు, సుబేదారుపేట, బాబు ఐస్‌క్రీం ఎదురు 1స్ట్‌ఫ్లోర్ 1000Sft, అన్ని వసతులతో వ్యాపారాలకు, ఆఫీసులకు మొత్తంగాని, 2 భాగాలుగాగాని బాడుగకు ఇవ్వబడును. 94402 79903, 98492 63031. [NA-11149]

SERVICES
■బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5441]

GOLD FINANCE
■ వివిధ తాకట్టు సంస్థలు, బ్యాంకుల నుండి బంగారు నగలు విడిపించి అమ్మి రొక్కం ఇప్పించబడును. బంగారు నగలు హోల్‌సేల్ రిటైల్‌తో సరఫరా చేయబడును. ఫోన్ : 77290 47122 [V- 6579]

నర్సరీ
■మా వద్ద మేలు జాతికి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, కొబ్బరి, జామ, మామిడి, దానిమ్మ, సీతాఫలం, నిమ్మ, బత్తాయి మొక్కలు లభించును. 9618893279. [B-786468]

TOURS & TRAVELS
■సింహాచలం, అరసవెల్లి, అరకు తేది 8.11.24 4రోజులు టిక్కెటు 1కి 6000/-. రామేశ్వరం, నవతిరుపతులు, త్రివేండ్రం తేది 13.11.24 5రోజులు టిక్కెటు 1కి 7500/- కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504. [NA-23823]

ప్రకటన గోరంత స్పందన కొండంత

OLD AGE HOME
■హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు మనుషులు కావలెను. జీతము 12000 – 15000 + ఉచిత వసతి + భోజనము. ఫోన్: 9347556162, 8309615249 [HA-8889]

WANTED
■Wanted experienced Hostel Warden & Tutor for School. Attractive Salary. Further Details Contact : 84998 16075. [NA-11145]

■Wanted Teachers to Teach Play to UKG & VI to X . Sub : Telugu, Hindi, Maths, social. Salary Negotiable. Further Details Contact : 89855 83305. [NA-2736]

■We Want Female Receptionist. Future Fitness GYM Nellore. Stonehousepet, Computer Knowledge Compulsory. Salary Based on Experienced. Cell : 81434 33878. [NA-11150]

■ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [M-1185486]

■RK Grand Guest INN లో రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు అర్జెంటుగా కావలెను. అడ్రస్ : అపోలో హాస్పిటల్ ఎదురు. నెల్లూరు. వివరాలకు సంప్రదించండి : 99635 45496. [N-1253657]

■అన్ని మండలాల్లో ప్రముఖ తెలుగు దిన పత్రికలో పని చేయుటకు విలేఖరులు కావలెను ఆసక్తి గలవారు వివరములకు సంప్రదించండి : 90300 68881. [N-1256652]

■హాస్పిటల్‌లో పని చేయుటకు డిగ్రీ విద్యార్హత కల్గిన కంప్యూటర్ నాలెడ్జ్ వున్న లేడీ కావలెను. వివరములకు సంప్రదించండి: 99499 60551. [NA-23821]

■కోవూరులోని ప్రముఖ ఫీడ్ ఫ్యాక్టరీలో పని చేయుటకు Tally & Income Tax Accounts లో అనుభవముగల అకౌంటెంట్స్ కావలెను. సంప్రదించండి: 70133 32153, 97015 15664. [NA-11148]

■ప్రముఖ ఫైనాన్స్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన Field Executives కావలెను. గూడూరు, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆఫీస్ నందు పని చేయుటకు టెలికాలర్స్ కావలెను. 87909 17575. [NA-23824]

■రిచ్ స్టైల్ జెంట్స్ & కిడ్స్ వేర్ షాపులో పని చేయుటకు సేల్స్‌బాయ్స్ కావలెను. ఆకర్షణీయ జీతం. షాపు నెం.2 కో-ఆపరేటివ్ బ్యాంక్ కాంప్లెక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. 9848863180. [NA-770]

■HDFC Bank Group నందు (Salary) పని చేయుటకు ఉద్యోగ - ఉపాధి అవకాశాల కొరకు మండలాల వారీగా (M/F) కావలెను. (పార్ట్ /ఫుల్ టైం). 96768 64933, 83286 73038. [NA-11146]

■సాయిరేఖ మెడికల్ గ్రూప్ నందు పని చేయుటకు సేల్స్ స్టాఫ్ (సీనియర్స్ లేదా జూనియర్స్), అకౌంటెంట్, క్యాషియర్ HR మరియు ఆఫీస్ బాయ్ కావలెను. సంప్ర: 8888660646, 9066841841 [NA-761]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు డే డ్యూటీకి యువతీ యువకులు, నైట్ డ్యూటీకి యువకులు కావలెను. జీతం : 15,000/-. సెల్ : 95501 89885. [NA-6647]

■నెల్లూరు సిటీలోని ప్రముఖ అక్రలిక్ బోర్డ్స్ తయారీ సంస్థ ఆర్గెనైజేషన్‌లో పని చేసేందుకు DTP, ఫోటోషాప్, కోరల్‌డ్రా నాలెడ్జ్ గలవారు కావలెను. Sal : 15K. (లేడీస్ ప్రాధాన్యత). 70321 74231. [NA-2733]

■నెల్లూరులోని ప్రముఖ గోల్డ్ సంస్థ నందు పని చేయుటకు అనుభవం కలిగిన గోల్డ్ సేల్స్ ఆఫీసర్స్, గోల్డ్ అప్రైజర్స్, Rtd. పోలీస్ కావలెను. సంప్ర : 91500 11538, 91500 61325 [NA-6648]

■లోటస్ హాస్పిటల్ నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు PROలు గా ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ మరియు వార్డు బాయిస్ కావలెను. పొగతోట, నెల్లూరు. 91212 82909. [NA-695]

CHANGE OF NAME
I, SHAIK RIZWAN S/o.RAHEMAN, my Wife name my Passport mentioned as SAMEENA SHAIK (Old Name) Residing at 20-9-120, Dycus Road, Nellore. Here by declare that my wife name changed as SAMEENABANU SHAIK (New Name) W/O.SHAIK RIZWAN, I further declare that both names are one and the same Person.

■ నెల్లూరు లోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేయుటకు అనుభవం గల కారు డ్రైవర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వివరములకు 9676605108, 9912445846 [G-185]

■ శ్రీమంతుల ఇళ్లలో పెద్దవారిని, పిల్లలను పేషెంట్లను 24/7 చూసుకొనుటకు వర్కర్స్ & ANM,GNMకావలెను. జీ:15k-18k భోజనము రూము ఉచితం.9154802910, 9154802913, 14 [G-786033]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ మీ మొబైల్ ద్వారా ప్రతి రోజు 50 మెసేజీలు పంపుతూ ప్రతి రోజు 500 పేమెంట్. వాట్సాప్‌లో Hi అని మెసేజీచేసి వివరాలకు కాల్ చేయండి. 8247808801 [M-1185411]

■ ప్రభుత్వ పాఠశాలల్లోContractపద్ధతిన పనిచేయుటకు Attender (14,000), Computer Operator (18,000), Watch men(13,000)లుకావలెను.#9059019050. [T-2341]

■ కార్పొరేట్ బ్యాంక్ లందు పనిచేయుటకు Assitant Manager, BDM, Cashier, Attendersకావలెను.జీ: 17000–30,000. # 88979 09097, 9059054439. [T-2342]

■ ప్రభుత్వ సంస్థల్లో Out Sourcingపద్ధతిన పనికి కంప్యూటర్ ఆపరేటర్లు, ఒకేషనల్ టీచర్లు, క్లర్క్స్, జూనియర్ అసిస్టెంట్,అటెండర్,సెక్యూరిటీగార్డ్స్, హౌస్ కీపింగ్‌స్టాఫ్ కావలెను. 9848771117, 88979 09097. [T-2343]

■ షిరిడీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-14726]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663 [HA-1380]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40 వేలు, ఫ్రీ రూం+భోజనం. HYD. 7995884445 [HA-98759]

■ Accountant Wanted: Here MotoCorp spare parts distributor నందు పనిచేయుటకు Tallyలో అనుభవం కలిగిన Male/Female కావలెను. Call: 7997112341 [WB-27797]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.